కాంగ్రెస్ పాలనలో ఎవుసం దండుగ
కేసీఆర్ హయాంలో ఎవుసం పండుగ
సంక్షేమ తెలంగాణ సారథి కేసీఆర్
తెలంగాణ అభివృద్ధికి వారధి కేసీఆర్

కాలిపోయే మోటర్లకు మోక్షం
24 గంటల కరెంటే లక్ష్యం
నెర్రెలు బారిన నేల
కాళేశ్వరంతో మారేను చేనులా

-బొల్ల ప్రవీణ్

**91827 77222**
హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ 'తెలంగాణ జైత్రయాత్ర'కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు, ఫొటో పంపడం మర్చిపోకండి.

సెలబ్రిటీ స్పెషల్

## పట్టువిడవని కమిట్‌మెంట్.. ఈ డెవలప్‌మెంట్

గత పదేండ్లలో హైదరాబాద్ రూపురేఖలే మారిపోయాయని, నగరాభివృద్ధిని చూస్తే ఆశ్చర్యంగా ఉందన్నారు ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి. హైదరాబాద్‌లో నివసిస్తున్నందుకు గర్వపడుతున్నానని అన్నారు. 'నమస్తే తెలంగాణ'తో ఆయన ముచ్చటిస్తూ.. నగర అభివృద్ధి విశేషాలను పంచుకున్నారు.



రాష్ట్ర విభజన జరిగి పదేండ్లు అవుతున్నది. హైదరాబాద్‌లో ఉన్న ప్రజలందరూ చాలా ప్రశాంతంగా, సామరస్యంగా ఉంటున్నారు. 2014 నుంచి ప్రతి సంవత్సరం హైదరాబాద్ ప్రగతి అబ్బురపరుస్తున్నది. హైదరాబాద్‌కు కొత్తగా వచ్చిన వారు ఇక్కడి అభివృద్ధి గురించే మాట్లాడుకుంటున్నారు. హైదరాబాద్‌లో ఉన్నామా లేక అమెరికాలో ఉన్నామా అని ఆశ్చర్యపోతున్నారు. ఇక్కడి అభివృద్ధిని బయటివాళ్లు మెచ్చుకుంటుంటే హైదరాబాద్‌లో నా కుటుంబంతో కలిసి ఉంటున్నందుకు గర్వంగా ఉంది. దేశ పటంలో తెలంగాణ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని దూసుకుపోతున్నది. అభివృద్ధిలో మన రాష్ట్రం దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచింది.

### హ్యాట్సాఫ్ తెలంగాణ

శాంతిభద్రతల విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి హ్యాట్సాఫ్ చెప్పాలి. పదేండ్లలో హైదరాబాద్‌లో ఏ చిన్న గొడవ జరిగిన దాఖలాలు లేవు. అంతలా ప్రజల మధ్య శాంతి, సామరస్యాలు



పరిఢవిల్లుతున్నాయి. ఇక రాత్రయితే హైదరాబాద్ అందం, వైబ్రేషన్స్ గురించి మాటల్లో చెప్పలేం. దేదీప్యమానంగా మన నగరం వెలిగిపోతున్నది. 'భగవంత్ కేసరి' సినిమా కోసం క్లైమాక్స్ షాట్స్ తీసినప్పుడు హైదరాబాద్ బ్యూటీ చూసి ఫిదా అయ్యాను. నూతన సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం కొలువుదీరడంతో ట్యాంక్‌బండ్ పరిసరాలు కొత్త శోభతో వెలిగిపోతున్నాయి. మంత్రి కేటీఆర్ డైనమిక్ లీడర్. హైదరాబాద్ అభివృద్ధి విషయంలో కేటీఆర్ చాలా కమిట్‌మెంట్‌తో ఉంటారు. రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకొనిపోతారు. ఈ రోజు హైదరాబాద్‌లో ఐటీ ఇండస్ట్రీ రాకెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్నదంటే దానికి కారణం కేటీఆర్ కమిట్‌మెంటే!

## నాడు-నేడు

- జల్లేరు... గుండె ఝల్లుమనిపించేలా...



వాన కోసం అందరం ఎదురుచూస్తాం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఓ ఎనిమిది ఊళ్ల జనం మాత్రం వానొస్తుందంటే వణికిపోయేవారు. దానికి కారణం జల్లేరు వాగు. జడివానకు ఉప్పొంగే వాగును దాటాలంటే గుండె ఝల్లుమనిపించాల్సిందే! ప్రస్తుత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపల్లి మండలం మర్కోడు- పెద్దూరు మధ్య ఈ వాగు ఉన్నది. అది పొంగితే పెద్దూరు అవతల ఉన్న గ్రామాలకు మండల కేంద్రంతో సంబంధాలు తెగిపోయేవి. పిల్లలు బడికిపోవాలన్నా, ఆడబిడ్డలు పురిటికి ఆస్పత్రికి వెళ్లాలన్నా ప్రాణాలకు తెగించాల్సి వచ్చేది.

- నల్లేరు మీద నడకను తలపించేలా...



జనాన్ని గుండెల్లో పెట్టుకునే పాలకుడు ఉంటే, ఎవరైనా గుండె మీద చేయి వేసుకుని పడుకుంటారు. కేసీఆర్ సీఎం అయ్యాక ఈ ఊళ్లకు అలాంటి భరోసానే దొరికింది. ఉప్పొంగే వాగుల్ని హద్దులో పెట్టి ముద్దు చేసే అలవాటున్న ఆయన ఇక్కడా అదే తీరు ప్రదర్శించారు. రూ.3.81 కోట్లతో జల్లేరు మీద వంతెన కట్టించారు. 2018లో బ్రిడ్జి పూర్తయ్యింది. ఇప్పుడు కాలాలతో సంబంధం లేకుండా పిల్లలు బడికి పోతున్నారు. గర్భిణులు ఆనందంగా ఆసుపత్రులకు వెళుతున్నారు. ఇప్పుడు కేసీఆర్ వాళ్లకు వానకన్నా ఇష్టం.

# జానా చేసింది బెత్తెడే..

## చేసిన హామీలన్నీ కృష్ణార్పణం • యంగ్ లీడర్ నోముల భగత్ వెంటే సాగర్ జనం

సాగర్ సవాల్

కుందూరు జానారెడ్డి @ పెద్దలు జానారెడ్డి. రాజకీయాల్లో ఫార్టీ ఇయర్స్ ఇండస్ట్రీ ఆయనది. ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 15 ఏండ్లు మంత్రిగా కూడా పనిచేశారు. ఇంత పెద్ద ట్రాక్ రికార్డు కలిగిన జానారెడ్డి తన సొంత నియోజకవర్గానికి ఒరగబెట్టింది ఏమిటంటే.. శూన్యం.

> తనకు రాజకీయ జీవితాన్ని ఇచ్చి, రాష్ట్ర నాయకున్ని చేసినందుకు నాగార్జున సాగర్ ప్రజలకు ఆయన ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్.. నియోజకవర్గాన్ని గాలికి వదిలేయడమే. నలభై ఏండ్లు జానారెడ్డి చేయలేని అభివృద్ధి పనులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నోముల నర్సింహ్మయ్య, నోముల భగత్ ఈ ఐదేండ్లలో చేసి చూపించారు.

కేసీఆర్ ప్రభుత్వ పాలనలో నాగార్జున సాగర్ రూపురేఖలే మారిపోయాయి. సమస్యలే తప్ప సొలతులు తెలియని సాగర్ నియోజకవర్గం ఇప్పుడు కొత్త శోభను సంతరించుకున్నది. కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూస్తున్న సాగర్ ప్రజలు ఈసారి కూడా గులాబీ జెండా ఎగరేస్తామంటున్నారు.

నాగార్జునసాగర్ నియోజకవర్గం 2009కు ముందు చలకుర్తి పేరుతో ఉండేది.1983 నుంచి ఇప్పటివరకు నలభై ఏండ్లలో ముప్పై ఏండ్ల పాటు జానారెడ్డి ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నారు. టీడీపీ, కాంగ్రెస్ హయాంలో అనేక శాఖలకు మంత్రిగా పనిచేశారు. కానీ, ఏనాడూ ఆయన నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదు. దీంతో జానారెడ్డి హయాంలో సాగర్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు. 1983లో మంత్రి కాగానే ఆయన నియోజకవర్గాన్ని వదిలి హైదరాబాద్‌కు మకాం మార్చారు. అప్పటినుంచి ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా, ఏ పని కావాలన్నా లోకల్ లీడర్లను పట్టుకొని ఓ కారు కిరాయికి మాట్లాడుకొని హైదరాబాద్‌లోని జానారెడ్డి ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. దీంతో క్రమంగా జానారెడ్డిపై సాగర్ ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది. దీంతో 2018 ఎన్నికల్లో జానారెడ్డిపై బీఆర్ఎస్ అభ్యర్థి నోముల నర్సింహ్మయ్యను గెలిపించారు. ఆయన మరణించడంతో 2021లో ఉపఎన్నిక వచ్చింది. ఆ ఎన్నికలో జానారెడ్డిపై నర్సింహ్మయ్య కుమారుడు నోముల భగత్ బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు.





### మళ్లీ బీఆర్ఎస్ జెండానే

ఈ ఎన్నికల్లో సాగర్‌లో ఇద్దరు యువ నేతల మధ్య పోటీ నెలకొన్నది. బీఆర్ఎస్ నుంచి మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్యే నోముల భగత్ పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ తరపున జానారెడ్డి తన కుమారుడు జయవీర్‌రెడ్డిని పోటీ చేయిస్తున్నారు. 2018, 2021ల్లో జానారెడ్డిని ఓడించిన సాగర్ ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించారు. నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు జరగడం, నోముల భగత్ ప్రజలకు అందుబాటులో ఉండటంతో మళ్లీ బీఆర్ఎస్‌నే గెలిపించాలని సాగర్ ప్రజలు భావిస్తున్నారు.

### 40 ఏండ్లలో జరగని అభివృద్ధి ఐదేండ్లలోనే..

కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టింది. నాలుగు దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలను కేసీఆర్ ప్రభుత్వం పరిష్కరించింది. తిరుమలగిరి సాగర్‌ను మండలం చేసింది. హాలియా, నందికొండను మున్సిపాలిటీలుగా మార్చి రూ.70 కోట్లతో మౌలిక సదుపాయాలను కల్పించింది. జానారెడ్డి హయాంలో గాలికొదిలేసిన హాలియాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు, నిడమనూరులో కోర్టు ఏర్పాటు, పెద్దవూర మండలంలో వరదకాల్వ నిర్మాణం, తిరుమలగిరి సాగర్ మండలంలో డీ, 8, 9 కెనాల్స్ పరిధిలో ఉన్న 7 వేల ఎకరాలకు లిఫ్ట్ ద్వారా సాగునీరు అందించడం వంటి అనేక సమస్యలను పరిష్కరించింది. తిరుమలగిరి సాగర్ మండలంలో 24,886 ఎకరాలకు సాగునీరు అందించేందుకు వీలుగా నెల్లికల్లు లిఫ్ట్ ఏర్పాటుకు సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. రూ.692 కోట్లతో లిఫ్ట్ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. గత 50 ఏండ్లుగా ఎన్ఎస్‌పీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న వారి ఇండ్లను 58, 59 జీఓ కింద క్రమబద్ధీకరించింది. సాగర్‌లో రూ.18 కోట్లతో 100 పడకల దవాఖాన నిర్మాణం, డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది కేసీఆర్ ప్రభుత్వం. హాలియాలో రూ.3 కోట్లతో 50 పడకల దవాఖాన నిర్మించింది.

### ఇంటింటికీ తాగునీరు.. ప్రతి ఎకరానికీ సాగునీరు

**నాగార్జున** సాగర్ ప్రజలు ఏండ్లుగా అనుభవిస్తున్న సమస్యలను కేసీఆర్ ప్రభుత్వం పరిష్కరించింది. రూ.108 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు ఇస్తున్నది. రూ.40 కోట్లతో మిషన్ కాకతీయ కింద 230 చెరువులు, కుంటలను బాగుచేయడంతో జలకళ వచ్చింది. భూగర్భ జలాలు పెరిగాయి. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు ఇస్తే బీఆర్ఎస్ కండువా కప్పుకుంటానని జానారెడ్డి నిండు అసెంబ్లీలో కేసీఆర్ ప్రభుత్వానికి సవాల్ విసిరి మడమతిప్పారు. రాష్ట్రమంతా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు ఇవ్వడమే కాదు సాగర్ నియోజకవర్గంలోనూ విద్యుత్తు వ్యవస్థను దారిలో పెట్టింది కేసీఆర్ ప్రభుత్వం. రూ.470 కోట్లలో 10 కొత్త విద్యుత్తు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ వ్యవస్థను మెరుగుపరిచింది. దీంతో లోఓల్టేజీ సమస్య పరిష్కారమయ్యింది. 20 ఏండ్లుగా అసంపూర్తిగా ఉన్న ఏఎంఆర్‌పీ లోలెవల్ కెనాల్(వరదకాల్వ)ను పూర్తిచేసి 30 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నది. రూ.72 కోట్లతో గొప్పగా బుద్ధవనాన్ని నిర్మించడంతో పర్యాటకంగానూ సాగర్ అభివృద్ధి చెందింది.

ద లీడర్..



# వెలుగుల రేడు సంజయ్

## 10వేల మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు

### జనం గుండెల్లో సుస్థిర స్థానం

> మసకబారిన కండ్లకు చికిత్స చేస్తూ ఎందరి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు డాక్టర్ మాకునూరు సంజయ్ కుమార్. జగిత్యాల నియోజకవర్గంలో వాడవాడలా ఉచిత నేత్ర వైద్య శిబిరాలను నిర్వహిస్తూ.. వెలుగుల రేడుగా వెలుగొందుతున్నారు. జగిత్యాలకు 'చూపు'ను ప్రసాదించిన నేతగా జనం గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు.

ఎమ్మెల్యేగా ఉంటూ ఏటా వెయ్యి కంటి ఆపరేషన్లు చేస్తున్నారు. మూడు దశాబ్దాల తన వైద్య జీవితంలో 40వేలకుపైగా కంటి శస్త్రచికిత్సలు చేశారు. అందులో 10వేల మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేశారు. జగిత్యాలలో ప్రాథమిక, మాధ్యమిక విద్య, విజయవాడలో ఎంబీబీఎస్ చదివారు. నేత్ర వైద్యంలో పీజీ చేశారు. తర్వాత ఆంధ్రాలోని ఉయ్యూరు చారిటీ దవాఖానలో కంటి వైద్యుడిగా జీవితాన్ని ప్రారంభించారు.

### సొంతగడ్డకు సేవచేయాలని..

1992లో మెట్‌పల్లి పట్టణంలో కంటి వైద్యశాలను ప్రారంభించారు. ఉయ్యూరు చారిటీ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించేది. ఆ స్ఫూర్తితో మెట్‌పల్లిలో తొలి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ప్రతివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించేవారు. 1999లో జగిత్యాలలో పావని కంటి దవాఖానను ప్రారంభించారు. 2000 సంవత్సరం నుంచి జగిత్యాల, ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు.

### ఆపరేషన్‌కు ఎవరూ ముందుకురాలే..


రాయికల్ మండలంలోని అటవీ గ్రామమైన జగన్నాథ్‌పూర్ గ్రామంలో నిర్వహించిన వైద్యశిబిరం ప్రత్యేకమైనదిగా డాక్టర్ సంజయ్ గుర్తుచేస్తారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించాం. వారికి మరుసటిరోజు ఆపరేషన్లు చేస్తామని చెప్పాం. అయితే ఒక్కరూ ముందుకు రాలేదు. ఎందుకంటే అప్పటి వరకు ఆ గ్రామంలో ఎవరికీ ఆపరేషన్ జరగలేదట.. అందుకే అందరూ భయపడ్డారు. పోలీసులు, ప్రజాప్రతినిధుల సహకారంతో నచ్చచెప్పి, ఆపరేషన్లు చేశాం.

### కేసీఆర్ స్ఫూర్తిగా రాజకీయాల్లోకి..

డాక్టర్ సంజయ్ కేసీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకుని బీఆర్ఎస్‌లోకి వచ్చారు. 2014లో జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి పోటీ చేసి, స్వల్పతేడాతో ఓడిపోయినా.. ప్రజలతో మమేకమై పనిచేశారు. 2018లో జగిత్యాల నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఎమ్మెల్యేగా గెలిచి, ప్రజాక్షేత్రంలో ఎంత బిజీగా ఉన్నా కంటి ఆపరేషన్లు కొనసాగిస్తూనే ఉన్నారు. 2021 మొదట్లో వంద రోజుల్లో వెయ్యి శస్త్ర చికిత్సలు చేయాలని సంకల్పించారు. కొవిడ్ తీవ్ర రూపం దాల్చడంతో ఉచిత శస్త్ర చికిత్సలు తగ్గించాల్సివచ్చింది. తిరిగి శస్త్ర చికిత్సలు ప్రారంభించి డిసెంబర్ చివరి నాటికి 911 శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. ఆ తర్వాత 2022లో 950 శస్త్ర చికిత్సలు చేశారు. ఇలా తన మూడు దశాబ్దాల వైద్య ప్రయాణంలో 40వేలకు పైగా శస్త్ర చికిత్సలు చేస్తే, అందులో పదివేలు ఉచిత శస్త్ర చికిత్సలే కావడం తనకు ఎంతో సంతృప్తినిచ్చాయని డాక్టర్ సంజయ్ పొంగిపోతారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'కంటివెలుగు', వైద్య సంస్కరణలు దేశానికే తలమానికంగా నిలిచాయని డాక్టర్ సంజయ్ సంబురపడతారు.




ఫన్‌టాస్టిక్




# జరగనిది చెబుతాం...

**'నమస్కారమండి విశ్లేషకుడు గారు.. మీ అసలు పేరే విశ్లేషకుడా?'**

'నమస్కారం! హా.. హా.. భలే అడిగారు. నా అసలు పేరు నేను కూడా మరిచిపోయాను. అందరూ నన్ను టీవీలో కనిపించే విశ్లేషకుడిగానే గుర్తుంచుకుంటారు. మీరూ అలానే పిలవండి.'

**'తెలంగాణ, ఆంధ్ర , కర్ణాటక , ఒడిశా అనే తేడాలేకుండా ఏ రాష్ట్రంలో, ఏ నియోజకవర్గంలో ఎన్నికలైనా మీరు ఫలితాలు చెప్పేస్తుంటారు. మీరు నిరంతరం దేశమంతా తిరుగుతుంటారా?'**

'భలే అడిగారు! ఇప్పుడు ఎండ వేడి ఎంత ఉంది అంటే మీరు సూర్యుడి దగ్గరికి వెళ్లొస్తారా..? లేదు కదా?! ఇక్కడి నుంచే ఉష్ణోగ్రత ఎంత ఉందో చెబుతారు. లక్షల కిలోమీటర్ల దూరంలో ఉండే సూర్యుడు ఎంత వేడిని పంపుతున్నాడో ఇక్కడే కూర్చొని చెపుతున్నప్పుడు, నాలుగైదు వందల కిలోమీటర్ల దూరంలోని నియోజకవర్గాల రాజకీయ వాతావరణం ఇక్కడి నుంచి చెప్పలేమా? అదోలెక్కా చెప్పండి! అయినా, మనలో మన మాట... కాళ్ల నొప్పులతో ఇంట్లో నుంచి బయట అడుగు పెట్టడమే నాకు కష్టంగా ఉంది. మా అబ్బాయి క్యాబ్ బుక్ చేస్తాడు. నేరుగా స్టూడియోకు వస్తాను. చర్చ ముగియగానే ఇంటికి వెళ్తాను.

**'రాజకీయ జోస్యాల్లో మీకు ఆదర్శం ఎవరు?'**

'జగడపాటి రామ్‌గోపాల్ ... రాజకీయ విశ్లేషణ, రాజకీయ జ్యోతిషం ఒకటే అని నిరూపించింది ఆయనే మరి!'

**'ఎందుకు ఆయన మీకు ఆదర్శం? ఆయన చెప్పిన జోస్యాలు నిజం అవుతాయనా?'**

'కాదు. జోస్యాలకు ఆయన మంచి గుర్తింపు తెచ్చారు. ట్యాంక్‌బండ్ చుట్టు పక్కల చిలకజోస్యం చెప్పేవారిని చూడండి! పావలా తీసుకొని జోస్యం చెబుతూ పూట గడవడానికి తంటాలు పడతారు. కానీ, జగడపాటి ఎన్నికల జోస్యంతో పార్లమెంట్ టికెట్ సంపాదించాడు. ఎంపీగా గెలిచాడు. అలా ఉండాలి జోస్యం అంటే.'

**'మీరు చెప్పిన జోస్యాల్లో పేరు తెచ్చినవి?'**

'తెలంగాణ రాదు అని, 2014లో, 2018 లోనూ గులాబీ పార్టీ గెలవదని.. చెప్పిన జోస్యాలు నాకు బాగా పేరు తెచ్చాయి.'

**'అవన్నీ జరిగాయి కదా!'**

'నా జోస్యం నిజమైందని నేను చెప్పానా? అవన్నీ నాకు మంచి ప్రచారాన్ని తెచ్చి పెట్టాయంతే!'

**'ఈ ఎన్నికలపై మీ జోస్యం చెప్పండి?'**

'షర్మిల సీఎం అవుతుంది.'

**'ఆమె పోటీ చేసేది ఒకటే సీటు కదా?'**

'అది నాకు అనవసరం. ప్రచారమే ముఖ్యం.'

**'మీ జోస్యం నిజం కాదు పందెమా?'**

'నా జోస్యాన్ని నమ్మి ఇతరులు పందెం కాయాలి. నేను నమ్మి పందెం కాయడానికి ఏమైనా పిచ్చోడినా... రాజకీయ విశ్లేషకుడిని ...'

■ మురళి